


# విజయభాను


45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 26-05-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 212 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## మచిలీపట్నంలో ఇండస్ట్రియల్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్



దావోస్ : దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఇప్పటికే లక్ష కోట్లకు పైచిలుకు పెట్టుబడులు వచ్చాయి. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను పారిశ్రామికవేత్తలకు సీఎం జగన్ స్వయంగా వివరిస్తున్నారు. తాజాగా మచిలీపట్నంలో కర్బన రహిత ఇండస్ట్రియల్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుపై ఏంఓయూ కుదిరింది. రాష్ట్ర ప్రభుత్వంతో ఏస్ అర్బన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, కంపెనీ తరపున అనిల్ చలమలశెట్టిలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. మచిలీపట్నంలో కర్బన రహిత ఇండస్ట్రియల్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటుపై ఏంఓయూ. రాష్ట్ర ప్రభుత్వంతో ఏస్ అర్బన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, కంపెనీ తరపున అనిల్ చలమలశెట్టి సంతకాలు.

## అన్యం సాయి జనసేనకు చెందిన వ్యక్తే



### ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: కోనసీమ అల్లర్ల వెనుకున్న కుట్రకోణం స్పష్టంగా అర్థమవుతోందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొందరి ప్రవర్తనే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. అమలాపురం దాడులపై ప్రతిపక్షాల స్పందన చూస్తుంటే.. వాళ్లే కథంతా నడిపించారనే అనుమానాలు బలపడుతున్నాయన్నారు. అల్లర్ల కేసులో నిందితులపై కఠిన చర్యలుంటాయన్నారు. 'దాడులకు

తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం

- రాజ్యసభ సభ్యులుగా నలుగురు నామినేషన్లు దాఖలు
- తొమ్మిది మంది రాజ్యసభ సభ్యుల్లో 5గురు బీసీలు
- రాష్ట్ర సమస్యలపై కేంద్రంపై ఉద్యమిస్తాం
- సామాజిక న్యాయం అమలులో సీఎం జగన్ దేశంలోనే నంబర్ వన్





అమరావతి (విజయభాను న్యూస్): రాజ్యసభ ఎన్నిక నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు వి.విజయ సాయిరెడ్డి, బీద మస్తాన్ రావు, ఎస్.నిరంజన్ రెడ్డి, ఆర్.కృష్ణయ్య లు నామినేషన్లను దాఖలు చేశారు. అనంతరం అమరావతి వైఎస్ఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్ష కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ వేసిన అనంతరం వి. విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మా పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన అవకాశం వల్ల, మేము నలుగురం కూడా రాజ్యసభలో అడుగుపెట్టబోతున్నాం. దీనికి సంబంధించి బుధవారం నామినేషన్లు వేయడం జరిగింది. మా అధ్యక్షుడి ఆశయాల మేరకు, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రం సమస్యలను పార్లమెంట్ దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ తామని మేమందరం ఈ సందర్భంగా తెలియ చేస్తున్నామన్నారు. ఇది రాష్ట్రాల

తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వైఎస్సార్‌సీపీ



అమరావతి: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడు ఎమ్మెల్సీ అనంతబాబుపై సస్పెన్షన్ వేటు పడింది. అనంత బాబును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 'పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు... తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం మరణానికి తానే బాధ్యుడిని అని ఎమ్మెల్సీ అనంతబాబు తమకు వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు ప్రకటించిన నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడమైనది' అని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా డ్రైవర్ హత్య కేసులో అనంతబాబును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కోర్టు అతనికి రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు.

## ఆనాడే అంబేడ్కర్ పేరు పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



మంగళగిరి: కోనసీమ ప్రాంతానికి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేరు పెట్టారని.. జిల్లాలకు కొత్త పేర్లు పెట్టేటప్పుడే అంబేడ్కర్ పేరు కూడా పెడితే బాగుండేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయం నుంచి పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఆనాడే అంబేడ్కర్ పేరు పెట్టి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేసిందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఒక నిర్ణయం

తరువాయి 2లో..

## ఆత్మకూరు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ: దేశంలో ఉప ఎన్నికల నగారా మోగింది. వివిధ రాష్ట్రాలలో ఖాళీ ఏర్పడిన పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఆరు రాష్ట్రాల్లో 3 ఎంపీ, 7 ఎమ్మెల్యే స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం కూడా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 30న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ జూన్ 6. నామినేషన్ల పరిశీలన జూన్7న. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ జూన్ 9. జూన్ 23న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 26న ఫలితాలు వెల్లడిస్తారు. జూన్ 28న ఉప ఎన్నికల షెడ్యూల్ ముగుస్తుంది. కాగా, మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మృతితో ఆత్మకూరు అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే.ooo

## ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎ.డి.బి.) ప్రతినిధులతో కమిషనర్ భేటీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆసియా అభివృద్ధి బ్యాంకుతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సహకారం అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులతో కమిషనర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జివిఎంసిలో ఎ.డి.బి. నిధులతో చేపడుతున్న 24 X 7 మంచి నీటి సరఫరా పనుల పురోగతిపై వారిరువురూ చర్చించారు. ఎ.డి.బి, యుసిసి ఆర్.టి.ఎంఫ్. (అర్బన్ క్లైమేట్ చేంజ్ రేసిలియన్స్ ట్రస్ట్ ఫండ్) గ్రాంటుతో చేపడుతున్నమేఘాద్రిగేడ్డలో 3 మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, ముడసర్లోవ రిజర్వాయర్ అభివృద్ధి పరచుటకు, 65 ఇ- వాహనాలు చెత్త సేకరణ కొరకు మరియు 10 ఇ-వాహనాలు బీచ్ రోడు సందర్శకుల కొరకు కేటాయించే పనుల నిమిత్తం అలాగే వాటి చార్జింగ్ పాయింట్లు మొదలైన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, బ్యాంకు ప్రతినిధులను కమిషనర్ కోరారు. ఆసియా బ్యాంకు అభివృద్ధి పనులలో ఎటువంటి అలసత్వం లేకుండా పనులు చేపట్టడం జరుతున్నాయని, అందుకు తమ సహాయ

తరువాయి 2లో..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఒక మిలియన్ మొక్కలు నాటడం లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :జూన్ నెల 5 వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఒక మిలియన్ మొక్కలు నాటడం లక్షంగా వివిధ శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరు తన ఛాంబరులో జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి ఈ విషయం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన ఒక లక్ష

తరువాయి 2లో..




# దాతలకు అభినందనలు

## - రెవెన్యూ మంత్రి ధర్మాన - శ్రీకూర్మంలో నిత్యాన్నదానం ప్రారంభం




శ్రీకాకుళం/శ్రీకూర్మం (విజయభాను న్యూస్) : ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ కూర్మంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు లాంఛనంగా ప్రారంభించారు. ధర్మాన సంకల్పం మేరకు దాతల సహకారంతో ఈ విశిష్ట కార్యక్రమానికి ఆరంభం ఇవాళ అయిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆనందం వ్యక్తం చేసారు. నిబంధనల మేరకు నిత్యాన్నదాన పథకం శ్రీకారం దిద్దుకునేందుకు యాభై లక్షల రూపాయలు దేవాదాయ ధర్మాదాయ శాఖకు డిపాజిట్ చేయాల్సి ఉంది. ఇందుకు అవసరం అయిన మొత్తాన్ని దాతల సాయంతో క్రోడీకరించి ధర్మాన ఆలయ అధికారులకు ఎప్పటికప్పుడు అందించి, సంబంధిత పనులు వేగం అందుకునేందుకు ఎంతగానో చొరవ చూపారు. ఆయన కృషి ఫలితంగానే ఈ ఆలయాన అన్నదాన క్రతువు అనుకున్న సమయానికే ఆరంభం కావడం ఆనందంగా ఉందని ఆలయ పాలక మండలి సభ్యులు ఆనందం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా దాతలకు ధర్మాన అభినందించారు. అదేవిధంగా మరికొందరు దాతలు కూడా ఈ క్రతువులో భాగం కావాలని, దీన్నొక గొప్ప సంకల్పంతో కొనసాగించాలని కోరారు. తొలుత ఆలయ ప్రాంగణాన కళింగ కోమటి సంఘం (జిల్లా శాఖ) ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ధర్మాన ప్రారంభించి, సంబంధిత నిర్వాహకులకు, దాతలకు అభినందనలు తెలిపారు. ధర్మానను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ దీవెనలు అందించారు. వైదిక భావం, ఆధ్యాత్మిక జీవనం ఇవాళ ఎంతో ముఖ్యమని ధర్మాన అభిప్రాయపడ్డారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సాయం ఎన్నడూ ఉంటుందని హామీ ఇచ్చారు. తన పిలుపునకు స్పందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

సత్ సాంగత్యానికి కేంద్రం దేవాలయం సత్ సాంగత్యానికి కేంద్రం దేవాలయం అని రెవెన్యూ మంత్రి ధర్మాన అన్నారు. ప్రజల చొరవతోనే దేవాలయాలకు ఆస్తులు సమకూ రాయి. ఇప్పుడు కూడా ఇలాంటి కార్యక్రమాలు ప్రజల సహకారంతోనే జరుగుతున్నాయి. మన సంపాదనలో ఎంతో కొంత సాటి మనిషి కి ఉపయోగపడేవిధంగా చేయడం ఎంతో ఉత్తమం. ఆ విధంగా ఇక్కడ నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహించాలన్నది మా సంకల్పం. ఇదొక అరుదైన ఆలయం. ఉత్తరాది నుంచి ఎంతో మంది వస్తున్నారు. వారికి మంచి ఆహారం అందించడం మన బాధ్యత. నా ప్రయత్నం కన్నా మీ అందరి సాయమే గొప్పది. నిర్ణయం నాది నా సంకల్పాన్ని నిరూపించింది మీరు. ఆ ఘనత మీ అందరిదీ.!

వెంటనే అన్నదాన ట్రస్టును రిజిస్టర్ చేసుకుని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు అన్నది పొందగలిగితే దీనికి దేశ వ్యాప్తంగా చందాదారులు వస్తారు. అదేవిధంగా అన్నదానంకు సంబంధించి ఈ ఏడాది చివరి నాటికి కోటి రూపాయల విరాళం సేకరించాలన్న ఆలోచన ఉంది. మీరు డబ్బులను సద్వినియోగం చేయాలి. అందుకు అనుగుణంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ఉంది అని నమ్ముతున్నాను. ఇదే విధంగా రానున్న పదేళ్ల కాలంలో సేకరించడం జరిగితే ఓ పది కోట్లు చేరి, స్వామి వారి భక్తులకు నిత్యాన్నదానం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆ విధంగా పనిచేసేందుకు ఇక్కడి అధికారులు ట్రస్టు ఏర్పాటుచేసి పనిచేయాలని కోరుకుంటున్నాను. నాణ్యమైన ఆహారం అందించండి. ఇక్కడ పెట్టిన భోజనం నేను నా జీవితాన



మరువను. నాణ్యతకు తిలోదకాలు ఇవ్వవద్దు. వంట శాలలోపాటించే పద్ధతులకు మంచి ప్రాధాన్యం ఇవ్వండి. డోనర్స్ కు ఇక లోటు ఉండదు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. భోజనం పెట్టే విషయమై సత్య సాయి బాబా సేవాసత్సంగాన్ని ఆదర్శంగా తీసుకోండి. రిమ్స్ రోగులకు వాళ్లు మంచి ఆహారం అందిస్తున్నారు. దాతలు అడిగిన రోజు న ఆయన పేరుతో భోజనం పెట్టండి. ఆ రోజు అన్నదానానికి కారణం అయిన డోనర్ పేరు చెబుతూ, వాళ్ల కూడా ఈ క్రతువులో భాగం అయ్యే విధంగా చూడండి. శాశ్వత ప్రాతిపదిక ఈ క్రతువు కొనసాగాలి అన్నది నా ఆకాంక్ష. దాతల సహకారంతోనే వంట శాల ఏర్పాటు త్వరలోనే కానుంది. అదేవిధంగా డోనర్స్ కు లోటు లేదు. మీరు బాగా పనిచేయండి..నేను ప్రభుత్వ తరపున మీకేం కావాలి అన్నది మాట్లాడి సాయం చేస్తాను. ఉత్తరాంధ్ర కళింగ కోమటి సంఘం వారు ఆధ్వర్యంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ని నెలకొల్పారు.. వారిని కూడా అభినందిస్తున్నాను అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కోమటి చైర్మన్ అంధవరపు సూరిబాబు, దేవాదాయ శాఖ ఏఈ శిరీష, ఈవో ఎస్ విజయకుమార్, ఎంపిపి గోండు రఘురాం, బరాటం రామశేషు, ముంజేటి కృష్ణ, బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ గోరు అనిత, డీసీఎంఎస్ గొండు కృష్ణ, కొనర్క్ శ్రీనివాసరావు, ఊన్నా నాగరాజు, ప్రత్యేక ఆహ్వానితులు పొన్నాడ రిషి పాలక మండలి సభ్యులు డబ్బిరు వాసు, పూడి కమల, ముంజేటి అప్పలకొండ , బోర కృష్ణవేణి, అనుపోజు నాగరాజు, గోరు శ్యామల రావు, ఉప్పాడా రవి, కొన్నాడ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పని కల్పించండి - స్పీకర్ తమ్మినేని




ఆమదాలవలస : పార్టీలకతీతంగా గ్రామంలో ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పని కల్పించాలని అధికారులకు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం ఆదేశించారు. పొందూరు మండలం వి ఆర్ గూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రారంభించారు 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు సుమారు ఎనిమిది సంవత్సరాలు ఆ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. ఆ గ్రామంలో ఉన్న కాలువను రోడ్డు గా మార్చడంలో వచ్చిన విభేదాల వలన నేటి వరకు ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో ఉపాధి హామీ పనులు నేడు పునః ప్రారంభం జరిగింది. ఇంటింటికి జాబ్ కార్డులు ఇచ్చి నేడు పనులు ప్రారంభించడం పట్ల ఆ గ్రామంలో ఉన్న ఉపాధి హామీ కూలిలలో ఆనందం వెల్లివిరిసింది ఉపాధి హామీ పనులు వి ఆర్ గూడెంలో ప్రారంభించడం పట్ల ఉపాధి హామీ కూలీలు స్పీకర్ తమ్మినేని సీతారాం వద్ద ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు జెడ్ పి టి సి కాంతారావు మండల టౌన్ పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, గాడ్ నాగరాజు, స్థానిక నాయకులు పెడడా అప్పలనాయుడు,రాములు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎ.డి.బి.) ప్రతినిధులతో కమిషనర్ భేటీ

సహకారాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎ.డి.బి. ఇండియా ప్రతినిధి అశ్విన్, అనిత కుమారి, తమోషి భట్టాచార్య, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజినీరు కెవిఎన్ రవి, పి.ఎం.యు. ప్రతినిధులు మధుసూదన్, ప్రసాద్, సురేంద్ర మరియు పి.ఎం.ఎస్.సి. ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ ప్రజలు సంయమనం పాటించాలి

### - రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కోనసీమ ప్రజలు సంయమనం పాటించాలని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు.ప్రశాంతంగా,పచ్చగా, ఆహ్లాదక రంగా ఉన్న కోనసీమ ప్రాంతంలో ఘర్షనలు జరగడము దురదృష్టకరము అని ఆయన అన్నారు.ఈ సున్నితమైన అంశంలో అందురూ ఆచి తూచి వ్యవహరించాలని అన్నారు.జిల్లాల పునర్విభజన సందర్భంగా అనేక జిల్లాలకు స్వాతంత్ర్యసమరయోదులు , లేదా ప్రముఖ వ్యక్తుల పేర్లు పెట్టడం సహజం.ఏమైనా అభ్యంతరాలు ఉంటే శాంతియుతంగా ప్రభుత్వానికి తెలపాలి.ఇటువంటి సంఘటనలు సామాజిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయి.భారత మాత ముద్దుబిడ్డల్లో అంబేద్కర్ ముందుంటారు.మహాత్మ గాంధి,అంబేద్కర్ కులాలకు అతీతులు,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పినట్లు యావత్ దేశానికె మహత్మ గాంధి - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశం అన్ని పేరు పెట్టాలి.కావున గౌరవ కోనసీమ ప్రజలు సంయమనం పాటిస్తారని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్టుమెంటు తరపున సవినయంగా కోరుతున్నాను అని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు కోరారు.

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం

సభ కాబట్టి రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దగ్గరకు తీసుకువెళ్ళి, వాటికి పరిష్కారం లభించేలా ప్రయత్నం చేస్తాం. కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ అయినా, బీజేపీ అయినా, ఏ ఇతర పార్టీ అయినా మా అందరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. కాబట్టి రాష్ట్రానికి సంబంధించి ఏ సమస్య అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుండి ఉద్యమం చేస్తుంది. అది ప్రత్యేక హెూదా అయినా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతికేకం కావచ్చు, మరేవిషయంలో అయినా రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం కానీ, ఇతర పార్టీలు వ్యవహరించినా మేము వ్యతిరేకిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాం.

**తొమ్మిది మంది రాజ్యసభ సభ్యుల్లో 5గురు బీసీలు.....**

రాజ్యసభలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య తొమ్మిదికి పెరుగుతుంది. ఈ తొమ్మిది మందిలో అయిదుగురు బీసీ సామాజిక వర్గాల వారుకాగా, మిగతావాళ్లు నాన్ బీసీలు ఉంటారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు మా ముఖ్యమంత్రిగారు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను మిగతా సామాజికవర్గాలతో పాటు సమాంతరంగా అభివృద్ధి చేసేలా , ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం, ప్రతి కార్యక్రమం ఆవైపే ఉంటుంది.

**కేంద్రంపై పోరాటంలో మా విధానం మాకు ఉంది.....**

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ.. ఏ సమస్య మీద అయితే పోరాడాలో దానిమీదే కేంద్రంతో పోరాడాలి, ప్రతిపక్షం, చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా ప్రతిదానిపై కేంద్రంపై పోరాడాలన్నది సరైన విధానం కాదు. రాష్ట్ర ప్రయోజనాలకు ఏది విరుద్ధమో వాటిమీదే కేంద్రంపై పోరాడాలి. మిగతా విషయాల్లో కేంద్ర, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలి. ఇది మా యొక్క విధానం. ఆవిధంగానే మేము పనిచేస్తామని సవినయంగా తెలియచేస్తున్నాం.

రాష్ట్రపతి ఎన్నికల్లో మా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ దేశ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటారు. రాజ్య సభ అభ్యర్థి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.... పార్లమెంటులో బీసీ బిల్లు ద్వారా బీసీలంతా జగన్ గారికి సెల్యూట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే నంబర్ వన్ సామాజిక న్యాయం పాటిస్తున్న నాయకుడు. గతంలో పరిపాలించినవాళ్లను అధిగమిస్తూ, సామాజిక న్యాయం అమలులో దేశంలోనే తొలిస్థానంలో నిలిచారు. ముఖ్యంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టించడం అన్నది చరిత్రాత్మక ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఇందుకు, దేశంలోని 75కోట్లమంది బీసీలు జగన్గారికి సెల్యూట్ చేశారు. ఇది సామాజిక న్యాయానికి సంకేతం. నామినేటెడ్ పదవుల్లో 50శాతం బడుగు, బలహీన వర్గాలకు ఇవ్వాలని చట్టాన్ని చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు కాకుండా, ఈ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా పేదవర్గాలను శాశ్వతంగా సమగ్ర అభివృద్ధి చేయాలన్న విజన్తో ఆయన పనిచేస్తున్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూలమైన మార్పు వస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవడం ద్వారానే నవ సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో జగన్ అమ్మ ఒడి పథకాన్ని తీసుకువచ్చారు. గొప్ప విజనరీగా ఈ పథకం ప్రవేశపెట్టడంతో మిగతా రాష్ట్రాలు కూడా ఈ పథకం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేవలం మాటల చెప్పడం కాకుండా.. ప్రతిది ప్రాక్టికల్గా చేసి చూపిస్తున్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్తో ఉన్నా, తనకు ఉన్న సర్వ శక్తులు ఒడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ ను ఈరోజు దేశమంతా ప్రశంసిస్తోంది. రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయకుండా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సర్వతోముఖాభివృద్ధికి జగన్ పనిచేస్తున్నారు.

రాజ్యసభ అభ్యర్థులు బీదా మస్తాన్ రావు, ఎస్ నిరంజన్ రెడ్డిలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజ్యసభలో తమవంతు పోరాటం చేసి, ముఖ్యమంత్రి జగన్ తమపై ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెడతామని చెప్పారు.

# అన్యం సాయి జనసేనకు చెందిన వ్యక్తే

కారణం వైఎస్సార్సీసీనేని టీడీపీ, జనసేన ఆరోపణలు చేస్తున్నాయి. టీడీపీ, జనసేనవి దుర్మార్గపు రాజకీయ ఆలోచనలు. మా మంత్రి, ఎమ్మెల్యే ఇళ్లపై మేమే దాడులు చేయించుకుంటామా? అన్యం సాయి జనసేనకు చెందిన వ్యక్తే. జనసేన కార్యక్రమాల్లో అన్యంసాయి పాల్గొన్న ఫోటోలు వచ్చాయి. విపక్షాల అరోపణలకు ఏమైనా అర్థం ఉందా.ఇలాంటి అడ్డగోలు ఆరోపణలు వారి విచక్షణకే వదిలేస్తున్నాం. పవన్ కల్యాణ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. టీడీపీ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ను పవన్ చదివారు. అంబేద్కర్ పేరు విషయంలో టీడీపీ, జనసేన వైఖరి చెప్పాలి. అడ్డ దారుల్లో ప్రయోజనం పొందాలని చంద్రబాబు యత్నిస్తున్నారు. ఏం చెప్పాలనుకున్నారో పవన్కే తెలియడం లేదు. అల్లర్ల విషయం వదిలేసి ఏవేవో మాట్లాడుతున్నారు. టీడీపీ హయాంలో అత్యాచార ఘటనపై పవన్కు వివరాలు అందిస్తాం. కులం, మతాలను అడ్డుపెట్టుకొని మేం అధికారంలోకి రాలేదు. సీఎం జగన్ కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు' అని సజ్జల అన్నారు.

## ఆనాడే అంబేద్కర్ పేరు పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు

తీసుకునేటప్పుడు సాధారణంగా కొంత వ్యతిరేకత ఉంటుందన్నారు. అయితే పేర్లు పెట్టేటప్పుడు ప్రభుత్వం సున్నితంగా వ్యవహరించాల్సిందని పవన్ అభిప్రాయపడ్డారు.

**ప్రజల దృష్టిని మళ్లించడంలో జగన్ నేర్పరి..**

మూడు రోజుల క్రితం వైకాపా ఎమ్మెల్సీ.. తన డ్రైవర్ను చంపేశారు. చంపి వాళ్ల ఇంటికే వెళ్లి మృతదేహం అప్పగిస్తారా?మృతుడు ఎస్సీ వ్యక్తి కావడంతో వ్యతిరేకత వచ్చింది. ప్రజల దృష్టి మళ్లించేందుకే కోనసీమలో గొడవలు రేపారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడంలో సీఎం జగన్ నేర్పరి. అమలాపురం విధ్వంసంలో కీలకంగా వ్యవహరించిన అన్యం సాయి వైకాపా నేతే. వాస్తవాలు స్పష్టంగా ఉంటే హెూంమంత్రి విపక్షాలపై నిందలు వేస్తారా? సజ్జల, విశ్వరూప్తో అన్యం సాయి ఉన్న ఫొటోలు అచ్చెన్నాయుడు విడుదల చేశారు. కోనసీమకే పేరు పెట్టడం వెనుక ప్రభుత్వ ఆలోచన ఏంటి? కడప జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టొచ్చు కదా? కులాల మధ్య ఘర్షణ రావణకాష్టం లాంటిది. కులాల పేరుతో గొడవలు జరిగితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు. వైకాపా ప్రభుత్వం బాధ్యత వహించాలి. యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. ఇలాంటి వారి ఉచ్చులో పడొద్దని మనవి చేస్తున్నాను. వైకాపా నేతలు గొడవలు తగ్గించే ప్రయత్నం చేయండి. సజ్జల వంటి పెద్దల అనుభవం కుల ఘర్షణలకు కారణం కాకూడదు'' అని పవన్ కోరారు.

**రెఫరెండం పెట్టండి..**

''కోనసీమ ఘటన ఒక కులానికి సంబంధించినది కాదు. కోనసీమ ప్రజలు సంయమనంగా ఉండాలి. అంబేడ్కర్ వంటి మహనీయుడిని జిల్లాకు పరిమితం చేస్తారా? రాజకీయ లబ్ధికోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. కోనసీమ జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టే విషయంలో రెఫరెండం పెట్టండి. కోనసీమ ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకోండి'' అని పవన్ ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బముగా జిల్లాలో ఒక మిలియన్ మొక్కలు నాటడం లక్ష్యం

మొక్కలను తదుపరి జులై 31లోపు 9 లక్షల మొక్కలను నాటడం పూర్తి గావించాలన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ వివిధ శాఖల అధికారులకు లక్ష్యాలు నిర్దేశించి ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, హాస్టళ్లు, జివియంసి, పార్కులు, ఖాళీ స్థలాలు, హౌసింగ్ లే అవుట్లు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు మొదలగు వాటన్నింటిలో మొక్కలు నాటడానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచాలని అటవీశాఖ అధికారి లక్ష్మణ్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి, జివియంసి, విమ్ఆర్డిఎ, జిల్లా పంచాయతి అధికారి, తదితర అధికారులు హాజరయ్యారు.

# అమలాపురం అల్లరులు సంఘ విద్రోహ చర్య

## -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్): అమలాపురం లో జరిగిన అల్లరులు కు నిరసనగా గాజువాక బీసీరోడ్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతర ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు. ఆయన ఆశయాలు, ఆలోచనలు భారత జాతి యావత్తుకూ చెందిన వెలకట్టలేని సంపద. అనిఆయన పేరు జిల్లాకు పెడితే తప్పు ఏంటని ప్రశ్నించారు.అలాంటి వ్యక్తి పేరు పెట్టినందుకు వ్యతిరేకిస్తున్న వారు ఇంకా ఈ సమాజంలో ఉన్నందుకు మనమంతా చింతించాలి. ఉద్యమం అంటే ధైర్యంగా చేసేది.. గుంట నక్కలాగా దాక్కుని చేసేది కాదు. ఇటువంటి అల్లరిమూకల చర్యలను ఖండించకుండా మౌనంగా ఉన్న కొన్ని పార్టీల నేతలే ఈ దుశ్చర్యకు బాధ్యులు అనుకోవాలి. ఇలాంటి అల్లరులు చేసే వారికి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కార్పొరేటర్లు తిప్పల వంశీ రెడ్డి, గుడివాడ అనూష,రాజాన రామారావు, ఉరుకుటి చందు , బొడ్డు నరసింహ పాత్రుడు, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మారుడి పూడి పరదేసి,మస్తానప్ప,పల్లా చిన్న తల్లి,యువ శ్రీ,దర్మాల శ్రీను, సిరట్ల వాసు, రోజా రాణి, శ్రీదేవి,బొడ్డ గోవింద్, మంత్రి శంకర్ నారాయణ, మంత్రి మంజుల, ఉమా,రాజా, పెడిరెడ్ల ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణలను ఆదుకోండి

## - ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర నేతలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కారం కోరుతూ విజయవాడలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు చేవూరు రామస్వామి, ప్రధాన కార్యదర్శి గోకవరం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి, ప్రధాన కార్యదర్శి గోడి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ లు మాట్లాడుతూ శ్రీపోతులూరి వీర బ్రహేంద్ర స్వామి వారి పేరుతో ప్రత్యేక జిల్లా కావాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం విభజన జరిగేటప్పుడు కడపలో ఒక నియోజకవర్గానికి శ్రీపోతులూరి వీర బ్రహేంద్ర స్వామి పేరిట నియోజక వర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు.కుల వృత్తులు కోల్పోయి విశ్వ బ్రాహ్మణలు రోడ్డున పడ్డారని వారి జీవన విధానం అస్థవ్యస్థంగా మారిందని వారి కోసం ప్రత్యేకంగా పథకాలు పెట్టి వారిని ఆదుకోవాలన్నారు విశ్వ బ్రాహ్మణల కుల వృత్తులు కాపాడాలన్నారు. విశ్వ బ్రాహ్మణలకు ఇస్తానన్న ఎమ్మెల్సీ ఇవ్వాల్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. పంచ వృత్తులైన కమ్మరం, కంచరం, వడ్రంగం,శిల్పం,స్వర్ణం వృత్తు దారులకు విడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు సబ్సిడీ పై రుణాలు మంజూరు చేయాలన్నారు విశ్వ బ్రాహ్మణల పిల్లలకు విద్యాఆవకాశాలు కల్పించాల్ని, విశ్వ బ్రాహ్మణలకు వైట్ రేషన్ కార్డు తో సంబంధం లేకుండా వైద్య సదుపాయం కల్పించాలన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన రెక్టార్



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత బుధవారం పరిశీలించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మహిళా హాస్టల్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మరమ్మ త్తులను పరిశీలించారు.భవనం లోపలికి చొచ్చుకుపోతున్న వృక్షాల కు ప్రూనింగ్ పనులు చేస్తున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏయూ బ్యూటి ఫికేషన్, శానిటేషన్ డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు వద్ద సిపిఎం సిపిఐ నిరసన కార్యక్రమం

భీమునిపట్నం: అధిక ధరలు అరికట్టాలని తగరపువలస లో పెట్రోల్ బంకు వద్ద నిరసన కార్యక్రమం చేశారు అనంతరం తగరపువలస లో పెట్రోల్ బంకు వద్ద నిరసన కార్యక్రమం సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల ప్రభావం వలన అన్ని రకాల వస్తువుపై రవాణా చార్జీలు పై పన్నులపై తీవ్ర ప్రభావం పడుతున్నది.

ఫలితంగా పేద ప్రజలు సామాన్య మధ్య తరగతి వర్గాల ప్రజల పై భారం పడుతున్నది కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి రాకముందు అంతర్జాతీయ ముడి చమురు బ్యారెల్ 110 డాలర్ ఉంటే దేశంలో లీటర్ పెట్రోల్ ధర 71 లీటర్ డీజిల్ ధర 57 ఉండేది కానీ 2014 లో అధికారంలోకి వచ్చాక పెట్రో ఉత్పత్తులపై మూడు వందల శాతం ఎక్సైంజ్ సుకం పెంచి 36 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుండి అధికంగా వసూలు చేస్తున్నా రని. ఓకే పన్ను విధానం అంటూ తీసుకొచ్చిన జిఎస్టి ని పెట్రో ఉత్పత్తులపై అమలు చేయకుండా ధరలు నియంత్రణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకుని ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్ ఎస్ ఎన్ మూర్తి , రవ్వ నర్సింగ్ రావు సిపిఐ నాయకులు శ్రీను రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై వెంటనే పన్ను తగ్గించాలి

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ పెట్రోల్ బంకు వద్ద నిరసన



అల్లూరి జిల్లా(విజయభాను)పాడేరు. పెట్రోల్ డీజిల్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకి పైసా పైసా పెంచి ఏకంగా 125 రూపాయల పై చిలుకు చేరుకోవడం జరిగింది అయితే ఇందుకు మినహాయింపుగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై తొమ్మిది రూపాయల పైన తగ్గించి కొంత ఊరట ఇచ్చారు.



అయితే రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం కేంద్రం తగ్గిస్తే మాకేంటి మా పట్టు మాదే అన్నట్టు ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా మొండివైఖరి చూపించడం సిగ్గుచేటు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు లో భాగంగా అమ్మ ఒడి ఒంటరి మహిళ పింఛన్లు అనేక కార్యక్రమాల్లో భాగంగా కొంత లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది అయితే దీనికి భిన్నంగా కోతుల రాజ్యం అన్నట్టు అమ్మ ఒడి లో 2000 పింఛన్ పెంచలేక ఉద్యోగస్తులకు సకాలంలో జీతభత్యాలు ఇవ్వలేక అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని వంద సంవత్సరాలు వెనకనేటె విధంగా రాజా రెడ్డి పరిపాలన సాగుతోంది. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని రాజారెడ్డి ప్రభుత్వం నేల కూలడం ఖాయమని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్ డీజిల్ పై ధరలు తగ్గించి ప్రజలకు భారం కాకుండా చూడగలరని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కుమ్మరిపుట్టు నుంచి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి స్థానిక పెట్రోల్ బంకుల వద్ద మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉక్కు దీక్షలకు డోలోమైట్ మైన్స్ ఉద్యోగుల సంఘీభావం



గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కూర్మ న్న పాలెం కూడలి లో చేపడుతున్న దీక్షలు బుధవారం కు 468 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎస్.ఎం.ఎస్ -1 విభాగానికి చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మాథారం డోలో మైట్ మైన్స్ కు చెందిన ఉద్యోగులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటిం చారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు కె.ఎస్.ఎన్ రావు, కె.రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కడతామని అన్నారు. కేంద్రం తన విధానాలను మార్చుకో క పోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇంకా ఈ దీక్షల్లో టి.ఎస్.ఎన్, బి.అప్పారావు, వెంకటేష్, రమణమూర్తి, మైన్స్ కార్మిక నేతలు బి.వీరు, కె. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు రద్దుచేయకపోతే పోరాటం ఉధృతం

## ధర్నాలో వామపక్షపార్టీల నాయకులు వెల్లడి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కేంద్ర బిజెపి ప్రభుత్వం భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర ధరలు రద్దుచేసే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని వామపక్షపార్టీల విశాఖ జిల్లా నాయకులు వెల్లడిరచారు. బుధవారం విశాఖజిల్లా సిరిపురం హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంక్ వద్ద వామపక్షపార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. బంక్‌కు వచ్చిన వారికి కరపత్రాలు పంపిణీచేసారు. పెంచిన ధరలు పూర్తిగా రద్దుచేయాలని, పెరిగే ధరలకు హద్దేలేదా అని పెద్దఎత్తున నినాదాలు చేసారు.

ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, ఎస్‌యుసిఐసి జిల్లా ఇన్‌ఛార్జ్ పి.గోవిందరాజులు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చేటప్పుడు నాటి ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గిస్తామని, ధరలు పెరగకుండా అదుపుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 ఏళ్ళలో అన్ని రకాల నిత్యావసర ధరలను అధికంగా పెంచి ప్రజలనడ్డి విరిస్తోందన్నారు. పెట్రోల్‌పై 49 రూపాయలు పెంచి కేవలం 8 రూ.లు, డీజిల్‌పై 50 రూ.లు పెంచి కేవలం 6రూ.లు తగ్గించిందన్నారు. వంటగ్యాస్‌పై 645 రూ.లు పెంచి కేవలం 200 రూ.లు తగ్గిస్తామని ప్రకటించడం సరైందికాదన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా భారీగా ధరలు పెంచి ప్రజలపై పెను భారాలు మోపడం దుర్మార్గపుచర్య అన్నారు. వామపక్షపార్టీలు, ప్రజలు, కార్మికులు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమించ డంతో కొద్దిపాటి ధరలను తగ్గించి చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిజెపి ప్రభుత్వం 2014లో ఉన్న ధరలకు తీసుకురావాలన్నారు. కేంద్ర వివిధ పన్నులను భారీగా విధించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము విధించిన పన్నులు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు.

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీలు, బస్ ఛార్జీలు, చెత్త, మురుగునీరు, ఆస్థిపన్ను వంటి ధరలు భారీగా పెంచింది. కేంద్రం, రాష్ట్రం వేసే పన్నుల బాదుడు వలన రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

26న జివిఎంసి కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సందర్భంగా జివిఎంసి మెయిన్ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకే వామపక్షపార్టీలు నిరసన కార్యక్రమానికి సిద్ధమవుతున్నాయన్నారు. వైసిపి కార్పొరేటర్లు ప్రజల పక్షాన ఉంటే చెత్తపన్ను, ఆస్థిపన్ను, మురుగునీటి పన్నులు రద్దుచేయడానికి పట్టుబట్టాలన్నారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

30న జిల్లా కలెక్టరేట్ అధిక ధరలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, నాయకులు వి.కృష్ణారావు, అనపర్తి అప్పారావు, కె.కుమారి, చంటి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వామనమూర్తి, మన్మధరావు, కె.వి.సుబ్బరాజు, శ్రీనివాస్, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు రవి, ఎస్‌యుసిఐసి నాయకులు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మంకీ పాక్స్...

ఒకనాడు కేవలం ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకున్న మంకీ పాక్స్ వైరస్ ఇప్పుడు ప్రపంచాన్ని ఆవరించనుందా? కరోనా మాదిరి మహమ్మారిగా మారనుందా? నివృత్తి జరిగేంతవరకు అనేక అనుమానాలు, సందేహాలు వెలువడుతూనే ఉంటాయి. తెలుగు నాట మసూచి, పెద్ద అమ్మోరు, స్ఫోటకంగా పిలిచిన వైరస్‌కు ఇది సోదరి. ప్రస్తుతానికి అలాంటి తీవ్ర హెచ్చరికలు వెలువడలేదుగానీ కరోనా నేపథ్యంలో అనేక వార్తలు భయపెడుతున్నాయి. ఇది పాక్స్ జాతికి చెందిన వైరస్‌గా కోతుల్లో గుర్తించినందున దానికి 'మంకీ పాక్స్' అని పేరు పెట్టారు. ఇది మసూచికి సంబంధించిందైనప్పటికీ అంతటి ప్రమాదకారి కాదని కొందరు అంటున్నా, అప్పుడే నిర్ధారించలేమని మరికొందరు హెచ్చరిస్తున్నారు. వరియోలా మేజర్, వరియోలా మైనర్‌గా పిలిచిన వైరస్‌లు మసూచి కారకాలు, ఇది గత శతాబ్దిలో 30 కోట్ల మందిని, అంతకు ముందు మరో ఇరవై కోట్ల మందిని బలి తీసుకుందని అంచనా. పదహారవ శతాబ్దిలో బ్రిటన్‌లో దీన్ని స్మాల్ పాక్స్ అని పిలిచారు. 1980లో ప్రపంచంలో పూర్తిగా నిర్మూలించినట్లు ప్రకటించి ఈ వైరస్ ఇప్పుడు అమెరికా, రష్యాల్లోని రెండు పరిశోధనా సంస్థలలో మాత్రమే ఉంది. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం, మంకీ పాక్స్ నుంచి ప్రపంచం గట్టి సవాళ్లను ఎదుర్కొంటున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధిపతి టెడ్రోస్ అధనోమ్ గెబ్రియోసస్ జెనీవాలో జరిగిన సమావేశంలో చెప్పారు.

ఐరోపా, ఉత్తర అమెరికా, ఆసియా ఖండాల్లోని 15 దేశాల్లో మే నెల మూడవ వారం వరకు 120 నిర్ధారణ లేదా అనుమానాస్పద కేసులు నమోదైనాయి. ఒక ప్రాంతం లోని జనాభాతో మరొక ప్రాంత జనాభాకు సంబంధం లేనప్పటికీ ఇన్ని చోట్ల వ్యాప్తి చెందటం ఆసక్తి కలిగిస్తున్నదని ఆఫ్రికా లోని కాంగోలో పదేళ్ల క్రితం ఈ వైరస్ మీద పరిశోధన చేసిన అమెరికా శాస్త్రవేత్త అనే రిమోయిన్ చెప్పారు. ఇది మసూచి సంబంధిత వైరస్ కనుక కరోనా మాదిరి వ్యాప్తి చెందదని మరో శాస్త్రవేత్త జే హూపర్ అన్నారు. ఇది సోకిన వ్యక్తులు దగ్గినపుడు అతి సమీపంలోని వారికి మాత్రమే సోకే అవకాశం ఉందన్నారు. ఇది సోకిన వారు ఎలాంటి చికిత్స లేకుండానే కొన్ని వారాల తరువాత ఎక్కువ మంది కోలుకుంటారని కూడా హూపర్ అంటున్నారు. ఇది ప్రాథమిక దశలో ఉన్నందున ఇప్పటికిప్పుడే నిర్ధారణగా దేన్నీ చెప్పలేమని మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని మరో వైరాలజిస్టు గుస్తావ్ పాలాసియో చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఇది కనిపించినప్పటికీ ఐరోపా, అమెరికాల్లో వ్యాప్తి చెందటానికి ఉన్న సంబంధం ఇంకా తెలియలేదు. ప్రస్తుతానికి మన దేశంలో ఈ వైరస్ దాఖలాలు లేవు. సోకిన దేశాల నుంచి వచ్చిన వారి మీద నిఘా వేసి, లక్షణాలున్నవారి నుంచి రక్త నమూనాలను సేకరించాలని ఆదేశించారు. స్త్రీ-పురుషుల సంపర్కం ద్వారా మంకీ పాక్స్ వ్యాపించదని భావించిన ఈ వైరస్ ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని మార్చుకొనేట్లు చేసింది. బ్రిటన్‌లో వెలువడిన కేసులలో ఎక్కువ మంది స్వలింగ, ద్విలింగ సంపర్క పురుషుల్లో కనిపించింది.

సంబంధం లేని దేశాల జనాభాలో ఇది కనిపించటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మసూచి (స్మాల్ పాక్స్)ను పూర్తిగా నిర్మూలించినందున దాని సోదరి మంకీ పాక్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంతకాలంగా భావిస్తున్నారు. బలహీనంగా, రోగనిరోధకశక్తి తక్కువగా ఉండేవారిలో మంకీ పాక్స్ సోకవచ్చని భావిస్తున్నారు. కాంగోలో కనిపించిన తరువాత 39 ఏళ్లకు 2017 నుంచి నైజీరియాలో రెండు వందల నిర్ధారిత, ఐదు వందల అనుమానాస్పద కేసులు నమోదయ్యాయి. 2003లో ఘనా నుంచి దిగుమతి చేసుకున్న ఎలుకల నుంచి అమెరికా లోని ఇల్లినాయిస్ కుక్కలకు, ఆ తరువాత 70 మంది స్థానికులకు సోకింది.

బ్రిటన్‌లో తొలి కేసు నైజీరియా వెళ్లి వచ్చిన పురుషుడిది కాగా తరువాత వారికి ఎలాంటి ప్రయాణ చరిత్ర లేదు. అమెరికా లోని మసాచుసెట్స్‌లో ఒకరికి నిర్ధారణైంది. అతను ఇటీవలే కెనడా వెళ్లి వచ్చినట్లు తేలింది. దాంతో 119 మిలియన్ డాలర్ల విలువగల మంకీ పాక్స్ వ్యాక్సిన్లు సరఫరా చేయాలని అమెరికా సర్కార్ కోరిందని బవేరియన్ నోర్డిక్ కంపెనీ ప్రకటించింది. అంతకు ముందే ఇచ్చిన ఆర్డర్‌తో కలిపితే 299 మిలియన్ డాలర్లని, కోటీ 30 లక్షల డోసుల మేర కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. వీటిని 2024-25లో సరఫరా చేస్తారు. మంకీ పాక్స్ సోకినవారిలో నూటికి పది మంది మరణించినట్లు గత సమాచారం వెల్లడిస్తున్నది. పరిశోధనకు తెచ్చిన కోతుల్లో 1958లో మంకీ పాక్స్ కనిపించింది. మానవుల్లో తొలి కేసు 1970లో నమోదైంది. ఇది వివిధ పద్ధతుల్లో , రకరకాలుగా సోకే అవకాశం ఉంది. వైరస్ ఉన్న జంతువు మనిషిని కరచినా, దాని రక్తం, స్రవించిన ద్రవాలను ముట్టుకున్నా, ఈకలను తాకినా రావచ్చు. ఎలుకలు, ఉడుతలు, వైరస్ సోకిన జంతు మాంసాన్ని...సరిగా ఉడికించకుండా తిన్నా ఈ వైరస్ సోకుతుంది. సంభోగం ద్వారా కూడా సంక్రమించవచ్చు. మనుషుల్లో జ్వరం, కండరాల నొప్పి, దద్దుర్లు, గాయాలు కావటం, చలి వంటి లక్షణాలు వుంటాయి. సాధారణంగా వైరస్ సోకిన తరువాత ఐదు నుంచి 21 రోజుల్లో లక్షణాలు కనిపించవచ్చు.

## ఘనంగా వాసుపల్లి కుమారుని నిశ్చితార్థ వేడుకలు

- వధూవరులను ఆశీర్వదించిన నగర ప్రముఖులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖ దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పెద్ద కుమారుడు సూర్య, రాశి ల వివాహ నిచ్చితార్ధ వేడుకలు బుధవారం బుధవారం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానుల సందడి మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీచ్ రోడ్ ఏరియా లో హోటల్ తాజ్ రెసిడెన్సీ లో ఉదయం 08 -36 నిముషాలకు పండితులు నిర్ణయించిన ముహూర్తానికి వధూవరులు కాబోయే సూర్య,రాశి ల తల్లి తండ్రులు తాంబూలాలు మార్చుకుని పురోహితుల వేదమంత్రాల మధ్య నిచ్చితార్ధ అంగీకారాన్ని తెలియచేసారు. ఈ వేడుకలకు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, వైస్సార్సీపీ సిటీ ప్రెసిడెంట్ & ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, జీవీఎంసీ మేయర్ గోలగాని హరివెంకట కుమారి, ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి షా, ఎమ్మెల్సీ వంశీ కృష్ణ, మాధవ్ రావు, స్టేట్ రెడ్క్యాప్ చైర్మన్ కేకే రాజు, స్టేట్ మత్స్యకార చైర్మన్ కోలా గురువులు, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ రెల్లి కేస్ట్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు , చిన రెహ్మాన్, చింతలపూడి వెంకట రామయ్య,డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, ద్రోణంరాజు శ్రీవాత్సవ శ్రీనివాసరావు, జోనల్ కమీషనర్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవీఎంసీ, రెవిన్యూ, హౌసింగ్, విద్యుత్ శాఖ, ICDS , పోలీస్ శాఖ సిబ్బంది , సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, సాయిరాం పార్లర్ సత్యనారాయణ, కంకటాల మల్లిక్ , స్టేట్ డైరెక్టర్ లు, జీవీఎంసీ కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, వాసుపల్లి అభిమానులు, శ్రేయాభిలాసులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై సూర్య,రాశి లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేదిక మీద దాంపత్య ప్రాశస్త్యం పై పండితుడు వ్యాఖ్యాన రూపంలో చేసిన వివరణ అందరినీ ఆకట్టుకుంది. తెలుగు సంప్రదాయానుసారం ఏర్పాటు చేసిన విందు లో పాల్గొని సంతృప్తిగా వెనుదిరిగారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ గారు మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి నిచ్చితార్ధవేడుకకు విచ్చేసి సూర్య,రాశి లను ఆశీర్వదించిన ప్రతిఒక్కరికీ కృత్ఞతలు తెలిపారు.





**సీతమ్మధార అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి ఆయన చేతుల మీదగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 14 వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు , ఏ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.**

## కవి సమయం

### 'మహిమలు'

చతుర్దశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : దశమి రా.11.18; ఆర్ద్ర ప.12.53; రా.వ.1.07ల 2.45.

శనివారం 12-09-2020

a **మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

c **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.


j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావ లసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# చందన రూపుడు... సింహాచలేశుడు

## సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ న ృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కె ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కెశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూవ్కెన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాేల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తు లకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం.



మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాేల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు అత్యధికంగా ప్రాధాన్యం కల్పించిన

# సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యం

### రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీసీ, ఎస్‌సి, ఎస్‌టీ మైనార్టీలకు అత్యధికంగా ప్రాధాన్యం కల్పించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ అన్నారు.బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు జరిగిన మేలు ప్రజలకు తెలియచెప్పేందుకు సామాజిక న్యాయ భేరి పేరిట చేపడుతున్న వైసిపి మంత్రుల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్పొరేషన్ డైరెక్టర్ లకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఆమె పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం వర్ధిల్లుతుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని కొనియాడారు.బిసిల అభ్యున్నతికి కోసం చేపడుతున్న బస్సు యాత్రలో పెద్దఎత్తున జనం పాల్గొని జయప్రదం చేయాలని అప్పలకొండమ్మ కోరారు.

## అనంతగిరి భీంపోలు సచివాలయ ఉద్యోగిపై దుర్భాషలాడిన నాన్ ట్రైబ్ గుత్తేదారుడి ఈశ్వరరావు పై చర్యలు తీసుకోవాలి

### శెట్టిరాజు అనంతగిరి, బీజేపీ, మండలం ప్రధాన కార్యదర్శి



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి భీమ పోలు గ్రామ సచివాలయ భవన నిర్మాణ గుత్తేధారుడు వీరమల్ల ఈశ్వరరావు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్ రాజా పై అనుచిత వ్యాఖ్యలు, చేసిన వీరమల్ల ఈశ్వర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న శెట్టి రాజు బిజెపి ప్రధాన కార్యదర్శి అనంతగిరి మండలం,

భీంపోలుపంచాయతీ సచివాలయ భవనము గుత్తేదారు వీరమల్ల ఈశ్వరరావు అసంపూర్తిగా భవనము వదిలివేయడం వలన,ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్ రాజా బిల్డింగ్ కడతారా ఎప్పుడు కడతారు అన్నమాటలు గిరిజనేతురుడైన గుత్తేదారు ఈశ్వరరావు కి మెసేజ్ పెట్ట గా ఈ మెసేజ్ నాకు పెడతావా నువ్వేంటి అని ఫోన్ లో బండ బూతులు తిట్టి నానా దుర్భాష లాడి అతను మనో వేదనకు గురి చేశాడు ఇతను గిరిజ నేతురడై. ( నాన్ ట్రైబ్) ఉండి గిరిజన ఉద్యోగస్తు లను మానసిక క్షోభకు గురి చేయటం అనంత బాబు గుర్తుకు వస్తున్నాడు, ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు డిమాండ్ చేసారు, ఈశ్వరరావు పై చర్యలు తీసుకొనే వరకు ఉద్యమిస్తామని ఆయన పత్రికలకు తెలిపారు.

## తైడా లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి మండలం తైడా లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇక్కడ కొలువు దీరిన రామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పంచామృత అభిషేకం.. తమల పాకులతో స్వామికి అర్చన కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో గిరిజనులు రైల్వే ఉద్యోగులు ఈ పూజలో పాల్గొన్నారు. ఆలయ ధర్మ కర్త రావులవలస రామచంద్ర రావు పర్యవేక్షణలో పూజ అనంతరం నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.

# చెత్తపన్ను రద్దు చేసే విధంగా పోరాడాలి

### టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : జీవీఎంసీ లో జరగ నున్న కౌన్సిల్ సమా వేశంలో ప్రజాప్రతినిధులు ప్రజలందరికీ వ్యతిరేకమైన 'చెత్త పన్ను'రద్దు చేసే విధంగా నిర్ణయం తీసు కొని పోరాడాలని టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ తెలిపారు. తగరపు వలస లో ఆయన నివాసంలో మాట్లాడుతూ అసలు చెత్తకు పన్ను ఎందుకు కట్టాలి, ఆస్తి పన్ను, ఇంటి పన్ను లోనే మునిసిపల్ సిబ్బంది అందించే పౌర సేవలకు చార్జీలు ఉంటాయనేది మనందరికీ తెలిసిన విషయమేననీ. ఇంటిపన్నుతో లైబ్రరీ, లైటింగ్ ,శానిటేషన్, స్పోర్ట్స్, ఫైర్ ఇలాంటి అనేక పౌర సేవల కోసం వినియోగించడానికి ఉపయోగించే టప్పుడు చెత్త పన్ను అని కొత్తగా ఈ పద్ధతి ఏమిటి అని చెప్పారు. గతంలో చెత్తను ఒక దగ్గర పోగు చేసి కొంతకాలం తర్వాత ఆ ''పెంట'' ను రైతులకు వ్యవసాయ భూముల్లో పంటలకు ఎరువు లేదా కంపోస్టు గా వినియోగిం చడానికి ఉపయోగించేవారనీ,మరి ఇప్పుడు కొత్తగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టి ఇంటింటి నుండి సేకరించిన చెత్తను పవర్ ,ఎరువుల తయారీ సంస్థలకు కంపెనీ లకు అమ్మడం చెత్తను అమ్మడం వలన ప్రభుత్వానికి ఆదాయమే వస్తుందనీ అన్నారు. మరి కంపెనీలకు ఇచ్చే చెత్తను నివాసాల నుండి సమీకరిస్తే ఆ చెత్తకు యూజర్ చార్జీల పేరిట పన్ను అడగటం ఎంతవరకు సమంజ సమనీ ప్రశ్నించారు.

సిటీ లో కొన్ని ప్రాంతాలు మినహా శానిటేషన్ పట్ల ప్రజలు సంతృప్తిగా లేరనీ, కొంతమంది కి మీరు విధించే యూజర్ చార్జీలు సంవత్సరానికి వారి ఇంటి పన్ను కన్నా చెత్త పన్నే ఎక్కువగా ఉంటుందనీ తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

ఆనందపురం (విజయభాను న్యూస్) : మండలం లోని హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. లొడగలవాని పాలెం పంచాయితీ నేల్తేరు గ్రామంలో గల ఆంజనేయ విగ్రహం వద్ద వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, ఆలయ ధర్మకర్తలు బంక సూర్యనారాయణ, పాండ్రంకి అప్పారావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మిక చింతన అల వర్చుకోవాలని అన్నారు. మంచి మార్గంలో వెళ్లి మన సంస్కృతి సాంప్ర దాయాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిమింటి అప్పలరాజు, కోరాడ రమణ, ఎర్రాజి స్వామి నాయుడు, బోధ నారాయణప్పడు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో వైసిపీ పాలన పట్ల వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది

### భీమిలీ టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలీ మండలం దాకమర్రి గ్రామం లో ఉన్న బీజేపీ నాయకులు సంకురు బుక్త ప్రకాష్ తన అనుచరులు తో భీమిలి టిడిపి కార్యాలయం లో.టిడిపి ఇన్ ఛార్జ్. కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో చేరారు. అదేవిధంగా బోడమేట్ట పాలెం గ్రామం నుండి వైసిపీ పార్టీ నాయకులు పార్టీ లో చేరారు.వీరంతా దాకమర్రి నుండి తగరపువలస మీదుగా బైక్ ర్యాలీ గా భీమిలి వచ్చారు. ముందుగా చిన్న బజార్ జంక్షన్ లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ కార్యాలయం లో మండల టిడిపి రూరల్ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పార్టీ లో చేరిన వారికి కోరాడ రాజబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని పార్టీ లో చేరానని అన్నారు. రాష్ట్రానికి పూర్వ వైభవమ్ రావాలంటే టి డి పి అధినేత చంద్ర బాబు తోనే సాధ్యమని అన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతు ప్రజలలో వైసిపీ పాలన పట్ల వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, వచ్చే ఎన్నికల్లో టిడిపి తప్పకుండ అధికారం లోకి వస్తుందని అన్నారు. టిడిపి ని అధికారమ్ లోకి తీసుకురావడమే లక్ష్యం గా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని అన్నారు. .ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టి డి పి సీనియర్ నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, గరికిన పరశురామ్, అల్లు చిన్నయ్య, కనకల సన్యాసి నాయుడు, పతివాడ రాంబాబు, పెంటపల్లి యోగి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సింహాద్రి గొల్లపేటలో స్వచ్ఛతా పక్వాడ



పరవాడ (విజయభాను న్యూస్) : స్వచ్ఛతా పక్వాడలో భాగంగా, గొల్లపేట్ గ్రామంలో పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఎంతోఉత్సాహంగా హాజరయ్యారు. స్వచ్ఛత గురించి నొక్కడ్ నాటకం ద్వారా యువ ఇటి లు తమ నటనా ప్రతిభను చూపించారు. గొల్లపేట గ్రామస్తులకు ఎన్టీపీసీ సింహాద్రి డస్ట్‌బిన్‌లు, వాషింగ్ సాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఎన్టిపిసి సింహాద్రి దీపాంజలింగర్ టౌన్‌షిప్‌లో ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించారు.ప్లాస్టిక్ సంచులు ఈ ప్రపంచంలో అత్యంత సాధారణ వస్తువులు, ఎందుకంటే ఇది మన పనిని సులభతరం చేస్తుంది మరియు మనకు చాలా సౌకర్యాలను ఇస్తుంది. రోజురోజుకు అవి మన జీవితంలో నిత్యావసరాలలో భాగం అవుతున్నాయి. కాబట్టి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం మానేయడం చాలా అవసరం. ప్లాస్టిక్ సంచులను నిషేధించడానికి అనేక కారణాలు ఉన్నాయి. మెరుగైన వాతావరణాన్ని సృష్టించడానికి మరియు క్షీణత నుండి రక్షించడానికి మనం వాటిని ఉపయోగించాలి. ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని ఆపడానికి ఉపయోగించే ఇతర పర్యావరణ అనుకూల పద్ధతులు ఉన్నాయి. ప్లాస్టిక్ సంచుల వాడకం ప్లాస్టిక్ కాలుష్యానికి పెద్ద కారణం ఎందుకంటే ఇది మన పర్యావరణానికి హాని కలిగిస్తుంది ఎందుకంటే అవి కుళ్ళిపోవడానికి సంవత్సరాలు పడుతుంది మరియు అవి జీవఅధోకరణం చెందవు. అందుకే మన సింహాద్రి ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని వ్యతిరేకించాడు. స్వచ్ఛతా పక్వాడ ఎన్టీపిసి సింహాద్రి యాజమాన్యం మా షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించి, దాని లోపాలను వివరించింది.

ఈ కార్యక్రమంలో జిసి చౌక్సే -గ్రూప్ జనరల్ మేనేజర్, రష్మీ చౌక్సే -డిఎల్‌సి ప్రెసిడెంట్, ఎజిఎమ్ హెచ్ అర్ మరియు ఎన్టీపిసి పిఅర్వో మల్లయ్య,ఇతర అధికారులు తథితర్లు పాల్గొన్నారు.

## అంతకాపల్లి గ్రామంలో వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని అంతకాపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఆరాధ్యదైవమైన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు బుధవారం ఉదయం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 5 గంటల నుండి స్వామి వారికి గ్రామ పురోహితుడు రవితేజ శర్మ ఆధ్వర్యంలో తమలపాకులు, సింధూరంతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తమలపాకులు, సింధూరంతో ప్రత్యేక పూజలు ,తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఉచితంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. అంతకాపల్లి గ్రామ వైస్ సర్పంచ్ గొర్లి అప్పారావు, ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే శ్రీ ముత్యాలమ్మ కోలాటం బృందం వారిచే నిర్వహించిన కోలాటం భక్తులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ గొర్లి అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావం అమర్చుకొని భక్తిభావం పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు. సాయంత్రం 7 గంటలకు శ్రీ రామ లక్ష్మణ సహిత శ్రీ అభయాంజనేయ స్వామి భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ గొర్లి అప్పారావు, రావాడ శ్రీరామ్మూర్తి, గొర్లి ఎర్రి నాయుడు, మిడతాడ సూర్యనారాయణ, మిడతాడ నాయుడు, గొంప రమణ, గొంప అప్పల నాయుడు, వనం సత్యనారాయణ, బోకం శ్రీను, జీ ఉదయ భాస్కర్, పూడి రామచంద్ర కుమార్, గనివాడ రమణ, సిహెచ్ గౌరీ శంకర్, సిరికి మహాలక్ష్మీ నాయుడు, బోకం నర్సింగరావు ,పోతల గౌరీష్ ,సిహెచ్ ముత్యాల నాయుడు, కర్రీ ఎరుకనాయుడు, మిడతాడ రమణ, భక్తులు పాల్గొన్నారు.

# మత్తు పానీయాలు విడ నాడండి మీజీవితాలు బాగుచేసుకోండి

## కె.రాము, సబ్ ఇన్స్పెక్టర్, అనంతగిరి




అనంతగిరి, విజయభాను న్యూస్, మండలంలోని కాశీ పట్నం పంచాయతీలో కాశీ పట్నం పంచా యతీలో కాశీ పట్నం గ్రామంలో అనంతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కె,రాము ఆధ్వర్యంలో ప్రవర్తన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ కె,రాము మాట్లాడుతూ..

గంజాయి రవాణా చేయవద్దు సారాయి కాయవద్దు,త్రాగవద్దు అని ప్రజలకు తెలిపారు సారాయి కాచిన గంజాయి అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని కనుక అటువంటి చట్ట వ్యతిరేక పనులు చేసి మీ కుటుంబాలకు దూరం అవద్దని హితవు పలికారు ఈ కార్యక్రమంలో అనంతగిరి పోలీసు సిబ్బంది, కాశీపట్నం సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి మరియు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ పనులు అపొద్దు మా కడుపు కొట్టొద్దు

## వాలాసి పంచాయతీ ప్రజలు



**మైనింగ్ గురించి ఏయస్ఆర్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి బయటకు వస్తున్న వాలాసీ పంచాయతీ సర్పంచ్, మాజీ సర్పంచ్ లు మరియు పంచాయితీ ప్రజలు**

అనంతగిరి విజయబాను న్యూస్, వాలాసి పంచా యతీలో నిమ్మల పాడు, కరకవలస,రాళ్ల గరువు లోని చాలామంది ప్రజలు బయట వలసలకు వెళ్లి జీవనోపాధి వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంది కాబట్టి, వాలాసి పంచాయితీ లోని ప్రజలకు స్థానికంగా జీవనోపాధి కల్పిం చాలనే ముఖ్య ఉద్దేశము మరియు మైనింగ్ కాంట్రా క్టరు ఏపిఎమ్ డీసీ ,కి చెల్లించే రాయల్టీ లో 20 శాతం పంచాయతీకి వచ్చే విధంగా మరియు రాబోయే రోజులలో స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగులకు ఏపీఎండిసి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మరియు స్థానికంగా ఉన్నటువంటి మెజారిటీ ప్రజలందరి తాగునీటి సదుపాయము, సైడ్ డ్రెయిన్లు, స్ట్రీట్ లైట్లు మొదలగు డిమాండ్ లకు మైనింగ్ వారు అంగీకరించినందున మేము మైనింగ్ కువ్యతిరేకం గా వెళ్లకుండా వారికి అనుకూలంగా ఉంటూ మా గ్రామ ప్రజలందరికీ పంచాయతీకి మంచి చేకూర్చే విధంగా ఆలోచన చేస్తూ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలాసి సర్పంచ్ సన్యాసిరావు, ఎక్స్ సర్పంచ్ ధర్మన్న, ఎక్స్ సర్పంచ్ గురుమూర్తి, మరియు వైస్ సర్పంచ్ ప్రేమావతి ఎక్స్ వైఎస్ సర్పంచ్ సుందర్ రావు వార్డు మెంబర్లు సాంబే లచ్చన్న, శిల్ప ఆసన్న, కేరంగి రామ్మూర్తి, సొంపి గాసులమ్మ, పి లచ్చన్న, కొర్ర గున్నమ్మ, దొనక ఎల్లమ్మ, పీసా కమిటీ మెంబర్లు చొంపి ప్రసాద్, బోడెమ్ నాయుడు, ధర్మన్న, రామన్న గ్రామ పెద్దలు జెన్ని పండన్న రామన్న,బాలరాజు....... ప్రజలు అందరూ పాల్గొన్నారు.


# ఫ్రాంచైజీ స్టోర్లతో తమ వాణిజ్య కార్యకలాపాలను విస్తరించిన అమెరికన్ ఈగల్

విశాఖపట్నం: అమెరికాలో 1977 నుంచి అత్యంత ప్రాచుర్యం పొందిన జీన్స్ బ్రాండ్ అమెరికన్ ఈగల్, తమ వాణిజ్య కార్యకలాపాలను భారతదేశంలో విస్తరించేందుకు ప్రణాళిక చేసింది. రాబోయే మూడేళ్లలో దేశవ్యాప్తంగా 50 స్టోర్లను ఏర్పాటుచేయనుంది. దీనిలో భాగంగా తమ మొదటి ఫ్రాంచైజీ స్టోర్‌ను రాజస్తాన్‌లోని జైపూర్‌లో అమెరికన్ ఈగల్ ఔట్‌ఫిట్టర్స్ నుంచి లైసెన్స్ పొందిన ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. భారతదేశంలో ఇది మొట్టమొదటి హై స్ట్రీట్ బ్రాండ్ స్టోర్. వ్యక్తిత్వం, స్వేచ్ఛ, స్వీయ వ్యక్తీకరణకు ప్రతీకగా ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ బ్రాండ్ నిలుస్తుంది. ఇది జీన్స్‌లో తాజా ధోరణులను అందించడంతో పాటుగా మహిళలకు 24-36 అంగుళాలు, పురుషులకు 29-38 అంగుళాల సైజులలో జీన్స్ అందిస్తుంది.ఈ ఆవిష్కరణ గురించి అమెరికల్ ఈగల్, ఇండియా బ్రాండ్ హెడ్, శ్రీ అశీష్ ముకుల్ మాట్లాడుతూ "అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జీన్స్ బ్రాండ్ అమెరికన్ ఈగల్. జైపూర్ లాంటి శక్తివంతమైన మార్కెట్‌లు అసాధారణ అవకాశాలను మాకు అందించనున్నాయి. ఎన్‌సీఆర్, హైదరాబాద్, పూనె, చండీఘడ్, చెన్నై, ముంబై, బెంగళూరు, కోల్‌కతా మరియు ఇప్పుడు జైపూర్‌లలో స్టోర్లతో ఇప్పుడు దేశంలో అత్యధిక శాతం ప్రధాన నగరాలను చేరుకున్నాము" అని అన్నారు."వినియోగదారుల అను సంధానిత, నిరూపిత వ్యాపార నమూనాతో మేము మరో 50 స్టోర్లను దేశ వ్యాప్తంగా రాబోయే మూడేళ్లలో కీలకమైన ఫ్రాంచైజీ భాగస్వాముల సహకారంతో తెరువనున్నాము" అని ఆయన అన్నారు.

# డిప్యూటీ సిఎం బూడీని కలిసిన సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు సుజాత



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులుమరియుపంచాయితీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు ని తారువ గ్రామంలో గల వారి స్వగృహంలో బుధవారం అనకాపల్లి జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింత కాయల సూజాత ముత్యాలు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము జిల్లా సర్పంచ్ ల సంఘం సభ్యులు అందరూ చిత్ర పటంతో ఘనంగా డిప్యూటి సీఎం బూడినీ సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లే లోవరాజు మరియు జిల్లా ఉపాధ్యక్షులు సుంకర సూరిబాబు మరియు కార్యవర్గ సభ్యులు తధితర్లు పాల్గొన్నారు.




**హనుమాన్ జయంతి సందర్భంగా 39వ వార్డు ఇల్లా రాజు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో జరిగిన మొదటిపూజలో ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని 108 వెండి తమలపాకులతో స్వామివారికి పూజ చేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ ఈ ఆలయంతో నాన్న స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావుకి ఎంతో అనుబంధం ఉండేదని,ఆలయంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో ఆయన పాల్గొనేవారని తెలియజేస్తూ...అలాగే తాను కూడా ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఆలయ అభివృద్ధిలో ముందుండి పనిచేస్తానని చెబుతూ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ప్రజాలందరిపైన ఉండాలని ఆకాక్షించారు.**

### రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం

### అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి శాస్త్రీ బాబు..

అల్లూరి జిల్లా. విజయభాను.ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయతి అమలగూడ,బోధిలిగూడ గ్రామాలలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు మేరకు అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి పాంగి శాస్త్రీ బాబు అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా పాంగి శాస్త్రీ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న పాలనను ప్రజలు గమనిస్తున్నారని మూడేల వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసినా అరాచకాలు,హత్యలు హత్యాచారాలు తప్ప ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనుల మీద దృష్టి సారించడం లేదని గత తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన ప్రాంతాల్లో వేసిన రోడ్లే దర్శనం ఇస్తున్నాయని అసలు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు.

# భీమిలీ లో ఘనంగా హనుమాన్ జయంతి



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక చిన్నబజార్స్మిత్ వీధి లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి కార్యక్రమం బుధవారం స్వామివారికి విశేష పూజలు ఘనంగా జరిగినట్లు ధర్మకర్తలు లచ్చుభుగత రామకృష్ణ, లక్ష్మీ దంపతులు తెలిపారు. ఉదయం 6 కు శ్రీ ఆంజనేయ స్వామి వారికి సుగంధద్రవ్యాల పంచామృతముతో అభిషేకములు చేసి, శ్రీ ఆంజనేయ స్వామి వారి అష్టోత్తర నామార్చన హెూమములు, ప్రసాద వితరణ చేశామని అనంతరం అడిదం సన్యాసిరాజు బృందం చే హరి భక్తి గీతాలు, సుందరకాండ, ఆలాపన చేశారు. 12 గంటలకు అన్న సమారాధన జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అలాగే భీమిలీ జోన్ తగరపు వలస రామాలయం, చిల్లపేట,జీరుపేట గ్రామంలో ఉన్న ఆలయం లో. శ్రీ అంజనేయ స్వామి జయంతి కార్యక్రమం వీరాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఉదయం 6 గంట నుంచే స్వామి వారికి పూజలు ప్రారంభించారు.

మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా హనుమాన్ జయంతి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామ పంచాయతీ లో హనుమాన్ జయంతి సందర్భంగా సంతబయలు ఆలయం వద్ద, సినిమా హాల్ జంక్షన్ ఆలయం వద్ద, సబ్ స్టేషన్ వద్ద ఆలయం లో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. స్వామి వారి కృప తో గ్రామస్థులు అందరూ సుఖ సంతోషాలుతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు,పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, పరవాడ వార్డు మెంబెర్లు పోతల అప్పలనాయుడు, పైల అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు రెడ్డి శ్రీను, నాగార్జున, నగేష్, అయ్యబాబు,అప్పలరాజు,తదితరులు పాల్గొన్నారు.


# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బాల్యవివాహాలు నిలువరించడం లో అది కారులు సిబ్బంది వైఫల్యం చెందినట్టు భావిస్తే వారిపైన కఠిన చర్యలకు సిఫారసు చేసేందుకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్పీసీఆర్) వెనుకాడే ప్రసక్తే ఉండదని కమిషన్ సభ్యులు గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు తెలిపారు. విశాఖ నగరంలో బుధవారం పర్యటనకు వచ్చిన వీరు మొదటిగా ఎంవిపి కోలనీ లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రొజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు,సిబ్బందితో వివిధ అంశాలపై ఆరా తీశారు,దత్తతలపైన,బాల్యవివాహాలు పైన సమగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేశారు,బాల్య వివాహాలు జరగక మునుపు నమోదైన కేసులు ఎన్ని,బాల్యవివాహాలు జరిగాక నమోదైన కేసులు ఎన్ని,వాటి పురోగతిపై రికార్డులను నిశితంగా గమనించారు,అనంతరం ఐసిడిఎస్,సిడిపిఓలు సూపర్ వైజర్లతో సమావేశమయ్యారు,సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణలు మాట్లాడుతూ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్లి బాల్యవివాహాలు,దత్తత చట్టాలపై పూర్తి అవగాహన కల్గించే భాద్యత అంగన్వాడీ కేంద్రాలు అధికారులు,ఉద్యోగులు కార్యకర్తలు సిబ్బందిపై ఉందని అన్నారు.బాల్యవివాహాలుపై నిర్లక్ష్యం వహించడం వల్ల అటువంటి బాలల జీవితాలు విషమ తుల్యంలోకి నెట్ట బడడం వెనుక ఎటువంటి అదృశ్య శక్తులు,వ్యక్తులు ఉన్నా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు,బాలల హక్కులకు విఘాతం కల్గించినట్టు తాము పూర్తిగా విశ్వసిస్తే సుమోటాగా స్వీకరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉంటామని అన్నారు.కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు అధ్యక్షతన బాలల అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి కమిషన్ ప్రతిష్టను మరింత పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ చిన్మయి దేవి,పి.డి.పద్మావతి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మెన్ రాధ, డిపిఒ.శరత్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి మొదటివార్షికోత్సవం





పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మామిడివానిపాలెం గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి రోజున శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి మొదటి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీ సీతారాముల వారిని సన్నాయి మేళాలు మేళతాళాలతో కోలాటాలతో మందుగుండు సామాగ్రి తో కన్నుల పండుగగా శ్రీ సీతారాములు వారిని మామిడివానిపాలెం గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా జరిపించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కళ్యాణంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ నాయకులు ఎంపీపీ పైలా వెంకటలక్ష్మి శ్రీనివాస్. రాష్ట్ర సిఈసి సభ్యులు పైలా శ్రీనివాసరావు. జడ్పిటిసి సభ్యులు పైలా సన్యాసి రాజు. పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు. చుక్క రామనాయుడు వైస్సార్సీపీ జిల్లా విభజన విభాగ జనరల్ సెక్రెటరీ నందవరపు శ్రీనివాస్ పాల్గొని సోమ వారు తీర్థాన్ని పుచ్చుకున్నారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాస్ కి మరియు జడ్పిటిసి సన్యాసి రాజు కి శాలువాతో సత్కరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి 25000 వేల రూపాయలు స్వామి వారికి విరాళంగా అందించారు. మధ్యాహ్నం జరిగే అన్నసమారాధన లో వేల మంది భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కన్నూరు పంచాయితీ సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణ వేణి,ఎంపీటీసీ గొల్లవెల్లి శ్రీనివాస్ ,వైయస్ఆర్పిపి సీనియర్ నాయకులు మడక సూరిబాబు, మడక గణేష్ ,కోరుకొండ వెంకటరమణ,గంతకోరు రవిమరియు ఆలయ కమిటీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జులై 1న గోపీచంద్ 'పక్కా కమర్షియల్' విడుదల



జులై 1న గోపీచంద్ 'పక్కా కమర్షియల్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పక్కా కమర్షియల్ టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రాసిన టైటిల్ సాంగ్ కు కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. కెరీర్లో ఎప్పుడూ లేనంత కొత్తగా గోపీచంద్ చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. సత్యరాజ్ మరోసారి ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రాశీ ఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి జకేస్ బీజారు సంగీతాన్ని అందిస్తున్నారు. ఎస్‌కెఎన్ సహ నిర్మాతగా వ్యవహరించారు.

## 'ఢీ' ఫోజుతో నెట్టింట రచ్చ చేస్తున్న విష్ణు- జెనీలియా



టాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో మంచు విష్ణు నటించిన యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రం ఢీ. ఇందులో జెనీలియా హీరోయిన్. దివంగత నటుడు శ్రీహరి ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో నటించగా నాచురల్ స్టార్ నాని అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయటం విశేషం. విష్ణు కెరీర్లో 5వ సినిమాగా వచ్చిన ఈ మూవీ ఏప్రిల్ 13, 2007లో విడుదలై సూపర్ హిట్ అయింది. విడుదలకు ముందు ఐదు కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిన ఈ మూవీ లాంగ్ రన్ లో దాదాపు పదకొండు కోట్ల షేర్ ను రాబట్టింది. కోన వెంకట్, గోపి మోహన్ ల పంచ్ డైలాగులు, బ్రహ్మి,విష్ణుల కామెడీ, శ్రీను వైట్ల టేకింగ్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణం. ఢీ మూవీ పోస్టర్స్ లో బాగా పాపులర్ అయిన ఒక ఫోజును ఈ మధ్యనే కలుసుకున్న మంచు విష్ణు, జెనీలియాలు రీ క్రియేట్ చేసారు. ఈ ఫోజును, పాత పోస్టర్ ను కంపేర్ చేస్తూ, మాలో ఎలాంటి తేడా రాలేదు, 15ఏళ్లగా మా మధ్య బంధం బాగా బలపడింది... అంటూ విష్ణు మంచు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసాడు. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఢీ సీక్వెల్ కు ముహూర్తం ఖాయం చేసారా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమోషన్స్ లో బిజీగా మానుషి చిల్లర్



మిస్ వరల్డ్ కిరీటం తెచ్చిపెట్టిన ఆరోభారత అందం మానుషి చిల్లర్. 2017 లో మిస్ వరల్డ్ విజేతగా నిలిచింది. 'పృథ్వీరాజ్' సినిమాతో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. జూన్ 3న పృథ్వీరాజ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో అక్షయ్ కుమార్ తో కలిసి సినిమా ప్రమోషన్స్ లో బిజీగా గడుపుతోంది చిల్లర్.. సోమవారం నిర్వహించిన ప్రమోషన్ ఈవెంట్ లో అక్షయ్ చిల్లర్ కు ప్రపోజ్ చేయడం ఆకట్టుకుంది. ఎల్లో డ్రెస్ లో మానుషీ ముసి ముసి నవ్వులు చిందిస్తూ. అక్షయ్ ప్రపోజల్ ని స్వీకరించింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ గా మారాయి. చిల్లర్ నటిస్తున్న మరో సినిమా 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా షూటింగ్ పూర్తి చేసుకుంది. రిలీజ్ కి రెడీగా ఉంది.

## ఆ వార్తల్లో నిజం లేదు.. ఖుషి టీం క్లారిటీ



విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న 'ఖుషి' సినిమా షూటింగ్ జరుగుతోంది. గత నెల 23న కశ్మీర్ లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా తొలి షెడ్యూల్ ను పూర్తి చేశారు. అయితే షూటింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగిందని వార్తలు వచ్చాయి. విజయ్, సమంతకు గాయాలైనట్లు ప్రచారం జరిగింది. తాజాగా ఈ వార్తలపై ఖుషి సినిమా టీం స్పందించింది. ఆ వార్తల్లో నిజం లేదని చెప్పింది. షూటింగ్ లో ఎలాంటి ప్రమాదం జరగలేదని, టీం అంతా క్షేమంగా హైదరాబాద్ కి తిరిగివచ్చినట్లు చెప్పారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు శివ నిర్వాణ దర్శకుడు. ఈ సినిమాను తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ 23న విడుదల చేయనున్నారు. జయరాం, సచిన్ ఖేడ్కర్, మురళీశర్మ, లక్ష్మీ, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## అదే టైటిల్.. వాల్తేరు వీరయ్య



ప్రస్తుతం చిరంజీవి చేస్తున్న ప్రాజెక్టుల్లో బాబీ దర్శకత్వం వహిస్తున్న 'మెగా 154' ఒకటి. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా పేరును ప్రకటించక పోయినప్పటికీ 'వాల్తేరు వీరయ్య' అని మొదట్నుంచీ ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు దర్శకుడు బాబీ తమ సినిమా టైటిల్ అదేనంటూ ధృవీకరించారు. విజయవాడలో అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశంలో చిరంజీవితో తాను చేస్తున్న చిత్రానికి 'వాల్తేరు వీరయ్య' టైటిల్‌ను ఖరారు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ సినిమాలో చిరంజీవికి జంటగా శృతిహాసన్ నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు.

## టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సూపర్ నోవాస్



నేటి నుంచి మహిళల విభాగంలో జరగనున్న మహిళల టీ20 ఛాలెంజ్ అందరినీ అలరించనుంది. తొలి మ్యాచ్‌లో భాగంగా ట్రయల్ బ్లేజర్స్‌తో సూపర్‌నోవాస్ పోటీపడదు. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని సూపర్ నోవాస్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. బీసీసీఐ 2018 నుంచి మహిళల విభాగంలో మినీ ఐపీఎల్‌ను నిర్వహిస్తోంది.

## తనయుడుతో పవన్ కళ్యాణ్..... పిక్స్ వైరల్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన ఇద్దరు పిల్లలతో సందడి చేశారు. అదే ఫోటోలో తన మాజీ భార్య రేణు దేశాయ్‌తో కూడా కనిపించాడు.ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా నందిన్ స్కూల్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత సోమవారం జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ వేడుకకు రేణు దేశాయ్ తన కూతురు రాగా పవన్ కళ్యాణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అకీరా నందయిన్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న పవన్, రేణు దేశాయ్, వారి కూతురు కలిసి దిగిన ఫోటో తెగ వైరల్‌గా మారింది.

## సూపర్‌నోవాస్ బోణి.. ట్రైల్‌బ్లేజర్స్‌పై 49పరుగుల తేడాతో విజయం



మహిళల టి20 ఛాలెంజర్స్ కప్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని సూపర్ నోవాస్ జట్టు బోణీ కొట్టింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సూపర్ నోవాస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 163పరుగులకు ఆలౌటైంది. ఛేదనలో స్మృతి మంధాన సారథ్యంలోని ట్రైల్ బ్లేజర్స్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9 వికెట్లు కోల్పోయి 114పరుగులే చేయగల్గింది దీంతో సూపర్ నోవాస్ జట్టు 49 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సూపర్ నోవాస్ జట్టు ఓపెనర్లు ప్రియా పూనియా(22), డోటిన్(32) కలిసి తొలి వికెట్‌కు 5 ఓవర్లలో 50పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత డియోల్(35), కెప్టెన్ హర్మన్ ప్రీత్(37) కూడా రాణించడంతో ఆ జట్టు భారీస్కోర్ దిశగా పయనించింది.
కానీ చివర్లో ట్రైల్‌బ్లేజర్స్ బౌలర్లు సమిష్టిగా రాణించారు.

## ఎన్టీఆర్ సమీరారెడ్డి పెళ్లి చేసుకోకపోవడానికి అసలు కారణం తెలిస్తే షాకవ్వాల్సిందే?



జూనియర్ ఎన్టీఆర్ సమీరారెడ్డి కాంబినేషన్ లో తెరకెక్కిన అశోక్, నరసింహుడు సినిమాలు తెరకెక్కిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ ను సొంతం చేసుకోలేదు.అయితే ఎన్టీఆర్ సమీరారెడ్డి ఒకరినొకరు ప్రేమించుకున్నారని కొన్ని కారణాల వల్ల వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోలేదని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో నందమూరి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.సీనియర్ ఎన్టీఆర్ ఎన్నో విజయాలను సొంతం చేసుకోగా ఆ కుటుంబం నుంచి సినిమాల్లోకి వచ్చిన బాలకృష్ణ సక్సెస్ అయ్యారు. బాలయ్య ఇప్పటికీ వరుస విజయాలతో కెరీర్ ను కొనసాగిస్తున్నారు. ఈ జనరేషన్ హీరోలలో జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే ఊహించని స్థాయిలో క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమా అంటే బాక్సాఫీస్ వద్ద రికార్డులు బ్రేక్ అవుతాయని ఫ్యాన్స్ భావిస్తారు.

నందమూరి కుటుంబంలోకి కోడలిగా అడుగు పెట్టే ఛాన్స్ వస్తే ఎవరైనా ఆ ఛాన్స్ ను వదులుకోవడానికి ఇష్టపడరనే సంగతి తెలిసిందే. వాస్తవం ఏమిటంటే జూనియర్ ఎన్టీఆర్ సమీరారెడ్డి మంచి స్నేహితులు కాగా వాళ్లిద్దరి మధ్య అంతకు మించి మరేం లేదని సమాచారం. ఒకరినొకరు పెళ్లి చేసుకోవాలని వీళ్లిద్దరూ ఎప్పుడూ అనుకోలేదని తెలుస్తోంది. వైరల్ అయిన రూమర్లను వీళ్లిద్దరూ పెద్దగా పట్టించుకోలేదని సమాచారం.తర్వాత కాలంలో జూనియర్ ఎన్టీఆర్ లక్ష్మి ప్రణతిని వివాహం చేసుకోగా సమీరా రెడ్డి అక్షయ్ వర్దే అనే వ్యక్తిని వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సమీరా రెడ్డి సినిమా రంగానికి దూరంగా ఉన్నారనే సంగతి తెలిసిందే. సమీరా రెడ్డి మళ్లీ సినిమాలలో నటించి ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లను ఖాతాలో వేసుకోవాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## 100మీ. హర్డిల్స్‌లో జ్యోతి జాతీయ రికార్డు

లండన్: ఇంగ్లండ్‌లో జరుగుతున్న లాఫ్‌బరో అంతర్జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజి తనపేర జాతీయ రికార్డును సవరించుకుంది. ఆదివారం రాత్రి జరిగిన 100మీటర్ల హర్డిల్స్‌లో 22ఏళ్ల జ్యోతి 13.11సెకన్లలో గమ్యానికి చేరి ం0.3మి.సెకన్ల తేడాతో తనపేర ఉన్న జాతీయ రికార్డును సవరించుకుంది. మే 10న సైప్రస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ మీట్‌లో జ్యోతి తొలిసారి 13.23సెకన్లలో గమ్యానికి చేరి ఈ రికార్డును నెలకొల్పింది.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

## విద్యార్థులకు రహదారుల భద్రత పై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకలక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రవాణా సౌకర్యాలు మెరుగుపరిచి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతల తో నిండి ఉన్నాయని జీవీఎంసీ అధికారులు వీటిని వీలైనంత త్వరగా సరిచేయాలని ఆదేశించారు. ఏ సి పి ట్రాఫిక్ మాట్లాడతూ జిల్లాలో 80 చోట్ల బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని తెలుపగా కలెక్టర్ వెంటనే వీటిని పరిశీలించి అవసరమైన చోట్ల సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాన్వెంట్ జంక్షన్ నుండి పెందుర్తి వరకు గల బి ఆర్ టి ఎస్ రోడ్డు లో పలు చోట్ల రోడ్లు గంతలుగా ఉన్నందున వాటిని వెంటనే మరమ్మత్తులు గావించాలని జి.వి.ఎం.సి అధికారులను ఆదేశించారు. షీలా నగర్ -సబ్బవరం జాతీయ రహదారి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాజువాక పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి చాలా ఇరుకుగా ఉందని పోలీసు అధికారులు తెలుపగా , జీవీఎంసీ అధికారులు తక్షణమే పరిశీలించి రోడ్డు వెడల్పు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలో హెచ్ పి సి ఎల్, ఐ ఒ సి ఎల్ కంపెనీ లోడింగ్ లారీలు రోడ్డుపైనే పార్కింగ్ చేయుటవలన ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉన్నదని పోలీస్ అధికారులు తెలుపగా, సంబంధిత కంపెనీల అధికారులతో మాట్లాడి అవసరమైన పార్కింగ్ స్థలం కేటాయింపుకు ప్రతిపాదనలు పంపాలని తెలియజేశారు. షీలా నగర్ నుండి పాత గాజువాక వరకు సర్వీసు రోడ్డును మెరుగు పరిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ట్రాఫిక్ అధికారులు కలక్టరు దృష్టికి తీసుకు రాగా, కలక్టరు స్పందిస్తూ నేషనల్ హైవే ప్రాజెక్టు అధికారి ని ఈ విషయం పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గాజువాకలో జగ్గు జంక్షన్ నుంచి ఉన్న ఆర్.అండ్.బి రోడ్డు జీవీఎంసీకి అప్పగించాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై రాత్రిపూట వెలుతురు సరిగా లేదని అవసరమైన చోట మొక్కలు ట్రిమ్మింగ్ చేయాలని, అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ విషయమై అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వెంకోజిపాలెం- హనుమంతవాక జాతీయ రహదారిపై వర్షం సమయంలో నీరు భారీగా చేరుతుందని తక్షణమే జివిఎంసి అధికారులు కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ కొరకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కళాశాలలు మరియు పాఠశాలలలో రోడ్డు భద్రత కు సంబంధించి అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ ,ఎన్జీవోస్ సంయుక్తంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా రవాణా అధికారి రాజారత్నం రహదారి భద్రతకు సంబంధించి గత సమావేశంలో చర్చించిన అంశాలు, ఇప్పటివరకు జరిగిన పనులను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి, జిల్లా వైద్యాధికారి శ్రీమతి విజయలక్ష్మి, పోలీసు అధికారులు , జీవీఎంసీ అధికారులు, నేషనల్ హైవే అధికారులు, రహదారులు, భవనాల శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎన్.జి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్టానికి పెట్టుబడులు రావొద్దనే చంద్రబాబు గ్యాంగ్ కోనసిమలో విధ్వంసకాండకు పాల్పడింది

**- మహనీయుడు అంబేద్కర్ ను అవమానిస్తే జాతి క్షమించదు**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దావోస్ సదస్సు ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనే దురుద్దేశంతోనే చంద్రబాబు గ్యాంగ్ కోనసీమలో విధ్వంసకాండకు పాల్పడిందని వైఎస్సార్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై అయన బుధవారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. శాంతిభద్రతల పరిస్థితి బాగా లేదనే కళంకం తెచ్చేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుడు అంబేద్కర్ ను అవమానిస్తే జాతి క్షమించదని, రాజకీయంగా పుట్టగతులు లేకుండా పోతారని హెచ్చరించారు.

మంటలు రాజేసి ప్రజాభిమానం పొందాలని చూడటం వృథా ప్రయాసేనన్న ఆయన నిప్పుతో చెలగాటం అస్సలు మంచిది కాదని చంద్రబాబుకి హెచ్చరించారు. ఇలాంటి కుట్రలకు పాల్పడిన వారంతా చరిత్రహీనులుగా మిగిలారని వెల్లడించారు. దేవుళ్ల విగ్రహాల ధ్వసం నుంచి తెలుగుదేశం పార్టీ అరాచకాలను జనం మర్చిపోలేదని చెప్పారు. ప్రజలను రెచ్చగొట్టి సాధించేది ఏమీ ఉండదని పేర్కొన్నారు. కోనసీమ జిల్లాను అంబేద్కర్ పేరుతో గౌరవించడం, దావోస్ నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు రావడం చంద్రబాబు బృందానికి నిద్ర పట్టకుండా చేస్తున్నాయని చెప్పారు. కార్యసాధకుడిగా శిఖర స్థాయికి ఎదిగిన జగన్ మోహన్ రెడ్డి అన్నిట్లో కనిపిస్తుండటంతో చమటలు పడుతున్నాయని వెల్లడించారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం దావోస్ లో జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తుంటే ,తమ రాజకీయ భవిష్యత్తు లేదని ఏపీలో ప్రతిపక్ష నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

చంద్రబాబు బాదుడే-బాదుడు కాస్తా బొంకుడే-బొంకుడుగా మారి అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు.చంద్రబాబు మీటింగులకు రప్పించిన కార్యకర్తలకు ఒక దిశా నిర్దేశం ఇవ్వకుండా 'అవునా కాదా తమ్ముళ్లూ' అంటూ, పదేపదే చప్పట్లు కొట్టాలని అడుక్కోవడం పార్టీ పరువు తీసిందని కింది స్థాయి నేతలు విసుక్కుంటున్నారని వెల్లడించారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- రావలమ్మా పాలెంలో చొక్కాకుల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు**

**- ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన వితరణ ప్రారంభించిన చొక్కాకుల దంపతులు**



సబ్బవరం (విజయభాను న్యూస్) : హనుమాన్ జయంతి సందర్భంగా సబ్బవరం మండలం,రావలమ్మపాలెం లో కొలివై ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో వీకే పీసీపీఐఆర్ యు డి ఏ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు దంపతులు మరియు సబ్బవరం మండలం వైస్ -ఎంపిపి చొక్కాకుల గోవింద జ్యోతి దంపతులు పాల్గొని తమలపాకులతో స్వామివారికి పూజ చేశారు. ఈ సందర్భంగా చొక్కాకుల లక్ష్మివెంకటరావు మాట్లడుతూ ప్రతీ సంవత్సరం మా పంచాయతీ లో ఉన్న ప్రజలకు అన్నసమారాధన చేస్తామన్నారు. అలాగే ఈ సారికూడా అన్న సమారాధన చేశామన్నారు. ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అంతకాపల్లి సర్పంచి సబ్బవరపు నారాయణమూర్తి , ఉమ్మడి జిల్లా వీఆర్ఓ సంఘం అద్యక్షులు సబ్బవరపు త్రినాథ రామకాసు, మాజీ సర్పంచి సబ్బవరపు దేముడుబాబు, గొంప పెద్ద రమణ , సబ్బవరపు రాము నాయుడు, మేడపురెడ్డి పైడితల్లి , సబ్బవరపు శ్రీను (దొర) , గొంప చినరమణ, రొంగలి బుచ్చెము నాయుడు, మేడపురెడ్డి జగన్నాదం , గొంప దేముడుబాబు, పల్లా రమణ , రాజాన నాయుడు, చిన్నం నాయుడు, వెంకన్న మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు .





# మాధవధార ప్రాంతంలో హనుమాన్ జయంతి వేడుకలు





మాధవధార/మురళీనగర్ (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 50వ వార్డ్ మాధవధారలో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామివారి దేవాలయం లో హనుమాన్ జయంతి వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, వ్యాపారవేత్త సనపల వాణి చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అంతకుముందు ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్ కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి, 50 వార్డ్ కార్పొరేటర్ వి. ప్రసాద్, డాక్టర్ కళావతి, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, పేడాడ నర్సింగరావు, సనపల బంగార్రాజు, సనపల వరప్రసాద్, చిన్నబాబు సనపల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి , సునీత , సరస్వతి , నాగచంద్రుడు, శ్రీరామ్ మూర్తి ,సనపల నరసింహస్వామి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలాండ్ వర్సిటీ ప్రొఫెసర్ గీతం సందర్శన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యలో "ఇన్‌స్ట్రుమెంటెడ్ అనాలసిస్ ఆఫ్ గైట్ అండ్ బ్యాలెన్స్- రీసెంట్ అడ్వాన్సెస్ " అనే వెబ్‌నార్ వారం రోజుల పాటు నిర్వహించటకు బుధవారం తేది: 25-05-2022న పోలాండ్ వార్సాలోని జోజెఫ్ పిల్సుడ్‌స్కీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ మిచాలినాబ్లాస్కీవిచ్ గీతంను సందర్శించారు. ఈ వెబ్‌నార్ నడక యొక్క విశ్లేషణలో పురోగతులను తెలియజేస్తుంది. ఈ వెబ్‌నార్‌లో దేశ వ్యాప్తంగా 265 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మరియు ఫిజియోథెరపిలు, మువ్‌మెంట్ సైన్స్ ప్రాక్టీషనర్లు పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫిజియెథెరిపి ఆద్వర్యలో ఏర్పాటైన సమావేశంలో గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, ఫిజయోథెరపి డైరక్టర్ డాక్టర్ మాధురి కాశీ, తదితరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గీతం వైస్-ఛాన్సలర్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనా రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గీతం స్పోర్ట్ డైరక్టర్ అరుణ్‌కార్తిక్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహరాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ పి.సి.కిషన్ ఖాజా, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ మిచాలినా బ్లాస్కీవచ్‌ను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఘనంగా సన్మానించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com